
# ఉయ్యూరు శ్మశానవాటిక అభివృద్ధి ప్రణాళిక




## చేపట్టబోయే నిర్మాణ నమూనాలు


దహన వాటిక


చివరి మజిలీ



రోటరీ కైలాస భూమి ముఖద్వారము


శివా...


ఫ్రీజరు బాక్సు



మహా ప్రస్థానం


పాత్ వే

ఇంకా మరెన్నో.......

## గౌరవనీయులైన ఉయ్యూరు పట్టణ ప్రజలందరికీ, రోటరీ కమ్యూనిటి సర్వీస్ ట్రస్ట్ వారి శుభాకాంక్షలు

"జాతస్యహిధ్రువో మృత్యు: ధ్రువంజన్మ మృతస్యచ
తస్మాదపరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి"

"పుట్టిన వానికి మరణం తప్పదు. మరణించిన వానికి పునర్జన్మ తప్పదు.కనుక అపరిహార్యాలైన ఈ విషయంలో శోకించ తగదు"

శ్మశానాన్ని 'రుద్రభూమి' అని కూడా అంటారు. రుద్రుడంటే శివుడు. అయన లయకారుడు. శ్మశాన సంచారి. శివునికిష్టమైన ప్రదేశం శ్మశానం. అది చాలా పవిత్రమైన ప్రదేశం. ధనవంతుడు - పేదవాడు, రాజు - బంటు, పండితుడు - పామరుడు ఇలాంటి భేదాలేవీ లేని ప్రదేశం శ్మశానం. ఎవరమైనా పిడికెడు బూడిదయ్యేది ఇక్కడే. నిజమైన సమానత్వం మనకు శ్మశానం లోనే కన్పిస్తుంది. జీవించినంతకాలం సంపాదనే ధ్యేయంగా మనం బ్రతికినా, జనన మరణాలు తప్పని ఈ సృష్టిలో ప్రతి మనిషి ఏదోనాడు చేరుకోవలసిన తుది మజిలీ ఇదే. ప్రతి జీవి తల్లి గర్భం నుంచి వచ్చేటప్పుడు ఎంత పవిత్రమైన పరిస్థితులు ఉంటాయో, ఈ ప్రపంచం నుంచి నిష్క్రమించేటప్పుడు కూడా కర్మకాండలకు అలాంటి పరిస్థితులే వుండాలి.

ఒక గ్రామం అభివృద్ధి చెందిందో లేదో తెలుసుకోవడానికి, ఆ ఊరంతా తిరగనవసరం లేదు.. ఆగ్రామ శ్మశానవాటికను చూస్తే చాలు అలాంటి పవిత్రమైన శ్మశానవాటికలు చాలా గ్రామాల్లో కాలు పెట్టాలంటే భయపడేవిధంగా వున్నాయి. మన ఉయ్యూరు శ్మశానవాటికను సుందరంగా అన్ని వసతులతో ఆధునీకరించి - దహన సంస్కారాలను, కర్మకాండలను సకల సౌకర్యాలతో నిర్వహించుకొనేందుకు - మంచి వాతావరణం, ఆహ్లాదకరమైన పరిసరాలతో హరిత ఉద్యానవనంగా, సౌకర్య వంతంగా తీర్చిదిద్దాలని "ఉయ్యూరు రోటరీ కమ్యూనిటి సర్వీస్ ట్రస్ట్" సంకల్పించింది. సుమారు కోటి రూ॥ వ్యయం కాగలదని అంచనా వేయటం జరిగినది. ఊరుమ్మడి బాధ్యతగా మన ఊరి శ్మశానవాటికను బాగు చేసుకోవటం మన ఊరి ప్రజలందరి బాధ్యత. ఒకరికొకరుతోడుగా ఈ కార్యక్రమానికి ప్రచారం చేసి, చేయూతనందించవలసిన బాధ్యత మనందరి పై వుంది. ఈ బృహత్తర కార్యక్రమానికి విరాళాలందించవలసినదిగా ఉయ్యూరు పట్టణ ప్రజలకు, దాతలకు " రోటరీ కమ్యూనిటి సర్వీస్ ట్రస్ట్ ఉయ్యూరు" విజ్ఞప్తి చేస్తోంది.

నగదు, చెక్కులు, డ్రాఫ్టులు స్వీకరించి రశీదులు ఇవ్వబడును
రోటరీ కమ్యూనిటి సర్వీస్ ట్రస్ట్, ఉయ్యూరు,
ఎకౌంట్ నెం. 496842907, ఇండియన్ బ్యాంక్,
**IFS CODE: IDIB000V054**
ఉయ్యూరు పేరుతో చెల్లించవచ్చు.

దాతలు సంప్రదించవలసిన చిరునామ :
1. శ్రీ వై. నాగేశ్వరరావు, సెల్ : 9000250648
2. జె. సత్యనారాయణ (సత్యం) : 9290740793

* విరాళాలకు సెక్షన్ 80 జి. ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు సదుపాయం కలదు.

సదా మీ సేవలో....
**రోటరీ కమ్యూనిటి సర్వీస్ ట్రస్ట్,**
**ఉయ్యూరు.**
email : rcstvuy@gmail.com
www.rotaryeyecarevyr.org

* రూ.50,000లు అంతకంటే ఎక్కువ విరాళమిచ్చిన దాతల పేర్లు శిలాఫలకంపై ప్రస్ఫుటంగా కనిపించేలా వ్రాయబడును.
* రూ. 5,116 లు విరాళమిచ్చిన దాతల పేర్లు శిలా ఫలకాలపై వ్రాయబడును.

## Development of Barial Ground (Kailasa Bhumi) in Vuyyuru Town

| SL | Name of Work : | Amount Rs. |
|---|---|---|
| 1 | Construction of R.C.C Roofed OFFICE BUILDING | 360000.00 |
| 2 | Construction of R.C.C Roofed VAN AND BOX | 407000.00 |
| 3. | Construction of R.C.C Roofed REST ROOM | 354000.00 |
| 4. | Construction of R.C.C Roofed FIRE WOOD STOCK | 304000.00 |
| 5. | Construction of R.C.C Roofed KRATUVULA BHAVANAM | 720000.00 |
| 6. | Construction of R.C.C Roofed THE LOST RESORT | 452000.00 |
| 7. | Construction of R.C.C Roofed CREMATION HALL | 844000.00 |
| 8. | Construction for Compound Wall | 1137000.00 |

| SL | Name of Work : | Amount Rs. |
|---|---|---|
| 9. | Construction of R.C.C ARCH | 250000.00 |
| 10 | Site levelling work | 1685000.00 |
| 11. | Construction for Drainage | 218000.00 |
| 12 | Tiles Laying of Path Way | 1082000.00 |
| 13 | Water line provisions in site area | 300000.00 |
| 14 | Laying of Crub Wall at sides of path Ways | 285000.00 |
| | | 8398000.00 |